RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శుక్రవారం । 3 । జూలై । 2026

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

### కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం

కరీంనగర్:జులై 02 (తెలంగాణ వాణి)



కమీషనరే ట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం తెలి పారు.శాంతిభద్రతల పరిర క్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తు న్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు,ఊరేగింపులను నిర్వహించకూడదని తెలి పారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావే శాలు, ర్యాలీలు నిర్వహించ కూడదని సంబంధిత అధికారుల నుండి అనుమ తులు తప్పనిసరి అని తెలిపారు.అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు.ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణా యుధాలను ధరించి సంచరించకూడదు.రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించ కూడదు.జన సంచారం మరియు అనుమతి పత్రాల లో పేర్కొన్నబడిన ప్రాంతాల లో మ్యూజిక్ లు,పాటలు, ప్రసంగాలు,రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు.ఈ ఉత్తర్వులు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం,1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ తెలిపారు.

# విద్యార్థుల అభ్యసన నైపుణ్యాల పెంపునకు అధ్యాపకులు కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్, జులై : 02 ( తెలంగాణ వాణి ప్రతినిధి )

విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు, తరగతి గదుల్లో వారిని క్రియాశీలకంగా ఉంచేందుకు అధ్యాపకులు నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా ఇంటర్మీడియేట్ కార్యాలయంలో ఫిజిక్స్ లెక్చరర్ల కు నిర్వహించిన ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేవలం సిలబస్ పూర్తి చేయడం మాత్రమే కాకుండా, విద్యార్థులకు సబ్జెక్టులపై స్పష్టత వచ్చేలా బోధనా పద్ధతులలో మార్పులు తీసుకురావాలని సూచించారు. ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించడంతో పాటు, అధ్యాపకులు తమ కమ్యూనికేషన్ స్కిల్స్‌ను మెరుగుపరుచుకోవాలని సూచించారు. కళాశాలల్లో నూతన పాఠ్యపుస్తకాల లభ్యతను పరిశీలించి, ఎక్కడైనా కొరత ఉంటే వెంటనే ప్రిన్సిపాల్, డి.ఐ.ఈ.ఓ ల దృష్టికి తీసుకువెళ్లి నివారించాలన్నారు. సైన్స్ సబ్జెక్టులలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ వినియోగాన్ని పెంచాలని, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా లభించే విద్యా విషయాలను తరగతి గదుల్లో ప్రాక్టీస్ చేయించాలని సూచించారు.విద్యార్థుల ప్రగతిని అంచనా వేసేందుకు ప్రతిరోజూ హోంవర్క్ ఇవ్వాలని, తరగతిలో వెనుకబడిన లేదా టీచర్ సపోర్టెడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు తొలుత సులువైన ప్రశ్నలు, ఆపై మధ్యస్థ, కఠినమైన ప్రశ్నలతో సాధన చేయించాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమైనందున, ప్రతీ విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా నెలవారీ సమీక్షలు, ఈ విద్యాసంవత్సరంలో 3 లేదా 4 కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాశాఖ అధికారి జాదవ్ గణేష్ కుమార్, జిల్లా అకడమిక్ కమిటీ సభ్యులు సూరజ్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు రమాకాంత్, తిరుపతి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఇతర జూనియర్ లెక్చరర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న బీజేపీ నాయకులు

మేడ్చల్, జూలై 2 (తెలంగాణ వాణి):



ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్‌లో బీజేపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా బీజేపీ మేడ్చల్ కౌన్సిల్ సభ్యుడు, 184, 185, 186 బూత్ శక్తి కేంద్రాల ఇన్‌చార్జి సంగిశెట్టి రవీంద్రసాగర్ మాట్లాడుతూ, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ సూచనల మేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించబడకుండా చర్యలు తీసుకుంటు న్నామని, ప్రతి ఓటరిని వ్యక్తిగతంగా కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ వారి ఓటు హక్కు పరిరక్షణకు కృషి చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఎల్ఏ-2 సబితా యాదవ్, ఉత్తరం మాదాక్షి, ఏ. లింగేశ్వర్‌తో పాటు బీజేపీ నాయకులు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నాగ్వార్‌లో ఇందిరమ్మ గృహాలు ప్రారంభించిన గ్రంథాలయ చైర్మన్

రాయికోడు:జూలై 2(తెలంగాణ వాణి ప్రతినిధి )



మండల పరిధిలోని ఇందిరమ్మ ఆదర్శ గ్రామంగా ఎంపికైన నాగ్వార్ గ్రామంలో గురు వారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నరసింహులు పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి ఇందిరమ్మ నూతన గృహా లను ప్రారంభిం చారు.ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ నాగ్వార్ గ్రామంలో చాలా గొప్పగా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవడం చాలా అభినందనీయ మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని ఇది చేతల ప్రభుత్వమని గుర్తు చేశారు.ఈ సందర్భంగా అతిథులందరికీ లబ్ధిదారులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంఏ షరీఫ్, వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, వైస్ చైర్మన్ వినయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్, సర్పంచులు గురుదాస్, చరణ్, సీనియర్ నాయకులు మహంకాళి, జ్ఞానేశ్వర్,జి విట్టల్,ఎం శివకుమార్, రాజకుమార్, ప్రవీణ్, పాండు, శ్రీనివాస్, లబ్ధిదారులు దత్తు, తదితరులు పాల్గొన్నారు.

# సంఘటిత పోరాటంతోనే సమస్యల పరిష్కారం

### ఆటో కార్మికుల సంక్షేమానికి ఏఐటియూసి నిరంతర పోరాటం

### యూనియన్‌లో చేరిన 150 మంది ఆటో డ్రైవర్లు

### రాష్ట్ర అధ్యక్షులు, కొత్తగూడెం పట్టణ సిపిఐ పార్టీ కార్యదర్శి కంచర్ల జమలయ్య

కొత్తగూడెం, జులై 02 (తెలంగాణ వాణి)

సంఘటిత పోరాటంతోనే ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, కొత్తగూడెం పట్టణ సిపిఐ పార్టీ కార్యదర్శి కంచర్ల జమలయ్య అన్నారు. శేషగిరి భవన్ లో గురువారం ఏఐటియూసి అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ 15వ పట్టణ మహాసభ యూనియన్ అధ్యక్షులు అబ్బులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు వివిధ అడ్డాల నుంచి పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు, కార్మికులు హాజరై సభను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం,




ఉపాధి భద్రత కోసం ఏఐటియూసి నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం ఉద్యమిస్తామని హామీ ఇచ్చారు. పెరుగుతున్న ఇంధన ధరలు, జీవన వ్యయానికి అనుగుణంగా ఆటో కార్మికుల సంక్షేమ పథకాల అమలు, సామాజిక భద్రత, ప్రమాద బీమా, పెన్షన్ వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. మహాసభలో యూనియన్ బలోపేతం, సభ్యత్వ నమోదు విస్తరణ, కార్మికుల హక్కుల పరిరక్షణకు చేపట్టాల్సిన కార్యాచరణపై పలు తీర్మానాలను ఆమోదించినట్లు పేర్కొన్నారు.



ఐటీయూసీలో భారీ చేరికలు :

కాగా, ఈ మహాసభలో వివిధ ఆటో అడ్డాల నుంచి 150 మంది ఆటో డ్రైవర్లు యూనియన్‌లో చేరగా, కంచర్ల జమలయ్య వారికి పార్టీ కండువా కప్పి సంఘంలోకి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతనంగా యూనియన్‌లో చేరిన ఆటో వర్కర్లు మాట్లాడుతూ, తమ సమస్యల పరిష్కారం కోసం ఏఐటియూసి ఆధ్వర్యంలో ఐక్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫయామ్, మర్రి కృష్ణ, ఆరెళ్ళి కృష్ణ, అబ్బులు, విజ్జి, బాబు జానీ దేశి, బొట్టు శ్రీను, మంద శ్రీను, జలీల్, గౌస్, చింటు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు పీకే ఓసీ డిప్ సైడ్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టు వేలంలో సింగరేణి తప్పనిసరిగా పాల్గొనాలి

### కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తోంది

### అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ( ఎ బి కే ఎం ఎస్- బిఎంఎస్)

కొత్తగూడెం సింగరేణి, జూలై 02 (తెలంగాణ వాణి)

ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి పరిధిలోని మణుగూరు ఏరియాలో గల పీకే ఓ సి-11 డీప్ సైడ్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్ట్ ఫైనాన్షియల్ బిడ్ వేలంలో సింగరేణి యాజమాన్యం తప్పని సరిగా పాల్గొనాలని బి ఎం ఎస్ అనుబంధ ఏబికేఎంఎస్, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యులు పి మాధవ నాయక్, యూనియన్ అధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం బీఎంఎస్ భవన్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ కార్పొరేట్ ఏరియా అధ్యక్షులు రామ్ సింగ్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. మణుగూరు పీకే ఓసీ డిప్ సైడ్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టు సింగరేణికి అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు.ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఫైనాన్షియల్ బిడ్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ నెల 7వ తేదీలోపు సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తప్పనిసరిగా బిడ్‌లో పాల్గొనాలని కోరారు. అంతేగాక సమర్థవంతమైన వ్యూహంతో ఈ ప్రాజె క్టును సాధించేందుకు అన్ని విధాలుగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.కేంద్ర బొగ్గు మరియు గనుల మంత్రిత్వ శాఖ ఈ ప్రాజెక్టు విషయంలో సింగరేణికి అనుకూల దృక్పథంతో ఉం దని, అయితే తుది కేటాయింపులో ఫైనాన్షియల్ బిడ్ అత్యంత



కీలకమైన అంశమని పేర్కొన్నారు. అందువల్ల ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ చేజారనీయరాదని స్పష్టం చేశారు. మణు గూరు ప్రాంతంలో ప్రస్తుతం కొనసాగుతున్న గనులలో బొగ్గు నిల్వలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయని వివరించారు. ఈ పరిస్థితిలో పీకే ఓసీ డిప్ సైడ్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టు సింగరేణికి దక్కకపోతే భవిష్యత్తులో మణుగూరు ప్రాంతంలో సంస్థ కార్యకలాపాలు పూర్తిస్థాయిలో నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక వేలాది మంది కార్మికుల ఉపాధి, స్థానిక ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ప్రాజెక్టులో సుమారు 215 మిలియన్ టన్నుల నాణ్యమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే ఇది సింగరేణి భవిష్యత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంలో, సంస్థ ఆర్థిక బలోపేతానికి, ఉద్యోగ భద్రతకు, తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధికి ఎంతో కీలకం కానుందని వివరించారు.దేశంలో బొగ్గు తవ్వకాల రంగంలో సింగరేణికి ఉన్న శతాబ్ద కాలపు అనుభవం, అత్యాధునిక సాం కేతిక పరిజ్ఞానం, నైపుణ్యం కలిగిన ఉద్యోగులు, సమర్థవం తమైన యంత్రాంగం, బలమైన మౌలిక సదుపాయాలు ఉన్నా యని తెలిపారు. ఈ ప్రాజెక్టును విజయవంతంగా నిర్వహిం చగల సామర్థ్యం సింగరేణికే ఉందని పేర్కొన్నారు.అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం సమన్వయంతో తక్షణ చర్యలు తీసుకుని ఫైనాన్షియల్ బిడ్‌లో పోటీగా పాల్గొని మణుగూరు పీకే ఓసీ ప్రాజెక్టును సింగరేణి కైవసం చేసుకునేలా అన్ని చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమా వేశంలో జి.వి. కృష్ణారెడ్డి, టీఎస్ పవన్ కుమార్, అజ్మీర వెంకటేశ్వర్లు, బి రాంసింగ్, మొగిలి పాక రవి, నర్సింగరావు, నరేష్, బాలకృష్ణ, శ్రవణ్ కుమార్, ఏ.మోహన్ పాల్గొన్నారు.

# శిశు మందిర్‌లో విద్యానిధి ఏర్పాటుకు కృషి

### శిశుమందిర్‌లో పేద విద్యార్థులకు ఉచిత విద్య, పుస్తకాలు, దుస్తులు

### శ్రీ సరస్వతి శిశు మందిర్ పాలక మండలి డైరెక్టర్లు



కొత్తగూడెం, జూలై 02 (తెలంగాణ వాణి)

కొత్తగూడెం మండల కేంద్రంలో రైతు బజార్ సమీపంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో చదువుకోవాలనే సంకల్పం ఉన్న పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, దుస్తులు, స్కాలర్‌షిప్ సౌకర్యం కల్పిస్తున్నట్లు శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యా నిధి డైరెక్టర్లు తెలిపారు. గురువారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, తల్లి లేదా తండ్రిని కోల్పోయిన, అద్దె ఇంట్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు శ్రీ సరస్వతీ శిశు



మందిర్‌లో ఉచితంగా అడ్మిషన్ పొందవచ్చని పేర్కొన్నారు. విద్యాదానం లక్ష్యంగా భారతీయ సంస్కృతి, సాంప్రదా యాలు, దేశభక్తి, క్రమశిక్షణ, మాతృదేశ గౌరవం, తల్లిదం డ్రులపై మమకారం పెంపొందించే దిశగా పాఠశాలకు మూ లధనం సమకూర్చి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వివరించారు. పిల్లల భవిష్యత్తు కోసం విలువలతో కూడిన విద్యను అందించేందుకు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని, అడ్మిషన్ల కోసం కూలీలైన్ కొత్త గూడెంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల ఆచా ర్యులను సంప్రదించాలని డైరెక్టర్లు కోరారు.ఈ కార్యక్ర మంలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ అధ్యక్షుడు తాటిపల్లి శంకర్ బాబు, విద్యానిధి డైరెక్టర్లు కొదుమూరి శ్రీనివాస్, సంక శ్రీనివాస్, పల్లపోతు వాసు, మిట్టపల్లి మురళి, అయిత ప్రకాష్ రావు, పసుమర్తి శీను, అయితా విశ్వేశ్వరరావు, బొడ్ల మహేష్, విమల్, తేరాల వీరభద్రరావు, గునిపాటి ఆనంద్, అబ్బగాని వెంకటేశ్వరరావు, భోగ నారాయణ, భోగ శ్రీనివాస్, మొండెం మోహన్ రావు, గుర్రం వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తులం బంగారం హామీ ఏమైంది?: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



హుజురాబాద్, జూలై 2 (తెలంగాణ వాణి ప్రతినిధి):

హుజురాబాద్‌లో నిర్వహించిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కల్యాణలక్ష్మి పథకం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం అందిస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో యూరియా కొరత ను నివారించిరైతులసమస్యలుపరిష్కరించాలనిప్రభుత్వాన్ని కోరారు.

# సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతులు కల్పించాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్




కొత్తగూడెం, జూలై 2 (తెలంగాణ వాణి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ డిమాండ్ చేశారు. కొత్తగూడెంలోని శేషగిరి భవన్‌లో జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యా సంవత్సరం ప్రారంభమై 17 రోజులు గడుస్తున్నా హాస్టళ్లు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నత అధికారులు వెంటనే వసతి గృహాలను పర్యవేక్షించి, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా వర్షాకాలం దృష్ట్యా విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా మెరుగైన సదుపాయాలు కల్పించాలని, దోమల నివారణకు దోమతెరలను పంపిణీ చేయాలని సూచిం చారు. హాస్టళ్లలో భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయా లని, విద్యార్థులకు సకాలంలో యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, జిల్లా వ్యాప్తంగా ఉన్న వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న వర్కర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మాణిక్యాల వినయ్, కొరిమి సంజయ్, ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ పోలీసులు అధికారులను గుండెల్లో నిలుపుకుంటారు




### పూర్వ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ:జులై 02 (తెలంగాణ వాణి ప్రతినిది)

వరంగల్ పోలీసులు తమతో కలిసి పనిచేసిన అధికారు లను ఎప్పటికీ గుండెల్లో నిలుపుకుంటారని పూర్వ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.వరంగల్ పోలీస్ కమిషనర్‌గా విధులు నిర్వహించి,ఇటీవల సైబరాబాద్ ట్రా ఫిక్ జాయింట్ కమిషనర్‌గా బదిలీ అయిన సన్ ప్రీత్ సిం గ్‌కు గురువారం ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా వీడ్కో లు కార్యక్రమం నిర్వహించారు.అనంతరం పోలీస్ అధి కారులు ఆయనను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలం కరించిన వాహనంపై సన్ ప్రీత్ సింగ్‌ను నిలబెట్టి, పోలీస్ అధికారులు తాళ్లతో ఆ వాహనాన్ని లాగుతూ తమ అభి మానాన్ని,గౌరవా న్ని చాటుతూ భావోద్వేగపూ రితంగా వీడ్కోలు పలికారు.అనంతరం సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో 15 నెలలపాటు విధులు నిర్వ హించిన కాలంలో ప్రతి అధికారి,ప్రతి పోలీస్ సిబ్బంది అందించిన సహకారం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. కమిషనరేట్‌లోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్ల శాంతి భద్రతల పరిరక్షణ ,నేరాల నియంత్రణ,ప్రజలకు మెరుగైన పోలీసు సేవలందిం చడంలో విశేష ఫలితాలు సాధించగలిగామని పేర్కొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ తో తనకు ప్రత్యేక అనుబంధం ఏర్పడిందని,ఇక్కడి అధికారులు, సిబ్బంది ,ప్రజలు చూపిన ప్రేమ,ఆదరణ జీవితాంతం గుర్తుండిపోతా యని తెలిపారు.భవిష్యత్తులో కూడా వరంగల్ పోలీస్ కమిషనరేట్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో డీసీపీలు ధార కవిత,రాజమహేంద్ర నాయక్, అదనపు డీసీపీలు సురేష్ కుమార్,శ్రీనివాస్, ప్రభాకర్ రావు,బాలస్వామి, ఏసీపీలు,ఇన్‌స్పెక్టర్లు,రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు (ఆర్.ఐలు), ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

